## 230వ అధ్యాయం

## ٢٣٠ ـ بَابُ اسْتِحْبَابِ صَوْمِ ثَلاثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ

## ప్రతి నెలా మూడ్రోజులు ఉపవాసం పాటించటం అభిలషణీయం

والأفضلُ صومُها في الأيام البيضِ، وَهِيَ: الثَّالِثَ عَشَرَ، والرَّابِعَ عَشَرَ، والخامِسَ عَشَرَ. وقِيلَ: الثَّانِيَ عشرَ، وَالثَّالِثَ عَشَرَ، وَالرَّابِعَ عَشَرَ، وَالصحيحُ المَشْهُورُ هُوَ الأَوَّلُ.

ప్రతి నెలా మూడు పున్నమి దినాల్లో ఉపవాసం ఉండటం శ్రేష్ఠమైన పద్ధతి. పున్నమి దినాలంటే చాంద్రమానం ప్రకారం నెలలోని 13, 14, 15 తారీకులు. మరికొందరి అభిప్రాయం ప్రకారం 12,13,14 తారీకులు. అయితే తొలి మాటే సరయినది, ప్రసిద్ధి చెందినదీను.

*(ఈ పలుకులు మాత్రం ఇమామ్ నవవీ -రహ్మాలై- గారివి. -అనువాదకుడు)*

١٢٥٩ ـ وعن أَبي هُريرةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: أَوْصاني خليلي ﷺ بثلاثٍ: صِيَامِ ثَلاثَةِ أَيَّامٍ مِن كلِّ شَهرٍ، وَرَكْعَتَي الضُّحَى، وَأَنْ أُوتِرَ قَبْلَ أَنْ أَنَامَ. مُتفقٌ عليهِ.

1259. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: నా మిత్రులు (అంటే దైవప్రవక్త -సల్లం) నాకు మూడు విషయాల గురించి హితోపదేశం చేసి వెళ్ళారు. 1) ప్రతి నెలా మూడురోజులు ఉపవాసం పాటించటం, 2) చాష్త్ వేళ రెండు రకాతుల నమాజు చేయటం, 3) రాత్రి నేను నిద్రపోయే ముందే విత్ర్ నమాజు చేసుకోవటం. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

١٢٦٠ ـ وعَنْ أَبي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قالَ: أَوْصَانِي حَبِيبِي ﷺ بِثَلاثٍ لَنْ

1260. హజ్రత్ అబూ దర్దా (రజి) కథనం: నా ప్రియుడు (దైవప్రవక్త -సల్లం) నాకు మూడు విషయాల గురించి హితోపదేశం చేసి వెళ్ళారు. నేను వాటిని ఎన్నటికీ నిర్లక్ష్యం చేయను. అవి: 1) ప్రతి నెలా మూడు

أَدَعهُنَّ مَا عِشْتُ: بِصِيَامِ ثَلاثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ، وَصَلاةِ الضُّحَى، وَبِأَنْ لا أَنَامَ حَتَّى أُوتِرَ. رواهُ مُسْلِمٌ.

రోజులు ఉపవాసం పాటించటం, 2) చాష్త్ వేళ నమాజ్ చేయటం, 3) నిద్ర పోకముందే విత్ర్ నమాజు చేసుకోవటం. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

١٢٦١ ـ وَعَنْ عبدِ اللهِ بنِ عَمْرِو بنِ العاصِ رَضِيَ اللهُ عنهُما قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «صَوْمُ ثَلاثَةِ أَيَّامٍ مِنْ كُلِّ شَهْرٍ صَوْمُ الدَّهْرِ كُلِّهِ» مُتَّفَقٌ عليهِ.

1261. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసం ఉండటం సంవత్సరమంతా (లేక ఎల్లకాలం) ఉపవాసం ఉండటంతో సమానం. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

١٢٦٢ ـ وعنْ مُعَاذَةَ العَدَوِيَّةِ أَنَّها سَأَلَتْ عائشةَ رَضِيَ اللهُ عَنها: أكانَ رَسُولُ اللهِ ﷺ يصومُ مِنْ كُلِّ شَهْرٍ ثلاثةَ أيَّامٍ قَالَتْ: نَعمْ. فَقُلْتُ: مِنْ أَيِّ الشَّهْرِ كَانَ يَصُومُ؟ قَالَتْ: لَمْ يَكُنْ يُبَالِي مِنْ أَيِّ الشَّهْرِ يَصُومُ. رواهُ مسلمٌ.

1262. హజ్రత్ ముఆజా అదవియ్యా, "దైవప్రవక్త (సల్లం) ప్రతి నెలా మూడు రోజులు ఉపవాసం ఉండేవారా?" అని హజ్రత్ ఆయిషా (రజి.అన్హా)ని అడిగారు. అందుకామె 'అవున'న్నారు. తర్వాత అదవియ్యా మళ్ళీ, "అయితే ఆయన నెలలోని ఏ రోజుల్లో ఉపవాసం ఉండేవారు?" అని అడిగారు. అందుకు ఆయిషా (రజి.అన్హా) "నెలలోని ఏ రోజులన్న విషయాన్ని పట్టించుకోకుండా ఆయన ఉపవాసం ఉండేవారు" అని చెప్పారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)

## ముఖ్యాంశాలు

ఈ హదీసు ద్వారా బోధపడేదేమిటంటే నెలలోని ఏ తేదీల్లోనయినా ఉపవాసం పాటించవచ్చు. ప్రత్యేకంగా ఫలానా తేదీల్లోనే నెలవారి నఫిల్ ఉపవాసాలు పాటించాలన్న నియమమేమీ లేదు. కాకపోతే 13,14,15 తేదీల్లో ఉపవాసం పాటించటం శ్రేష్ఠమైన పద్ధతి.

దానిక్కారణం దైవప్రవక్త (సల్లం) ఆ తేదీల్లో ఉపవాసం పాటించమని ఆదేశించారు. చాలా సందర్భాల్లో స్వయంగా ఆయన కూడా ఆ తేదీల్లో ఉపవాసం పాటించటాన్ని ఇష్టపడేవారు. రాబోయే హదీసులు ఈ విషయాన్ని వివరిస్తున్నాయి.

1263. హజ్రత్ అబూజర్ర్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: నువ్వు నెలలో మూడు రోజులు ఉపవాసం ఉండదలచుకుంటే, 13, 14, 15వ తేదీల్లో ఉపవాసముండు. (తిర్మిజీ-హసన్)

١٢٦٣ ـ وعَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنهُ قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «إذَا صُمْتَ مِنَ الشَّهرِ ثَلاثاً، فَصُمْ ثَلاثَ عَشْرَةَ، وَأَرْبَعَ عَشْرَةَ، وَخَمْسَ عَشْرَةَ» رواهُ الترمذيُّ وقالَ: حديثٌ حسنٌ.

(సుననె తిర్మిజీలోని ఉపవాస ప్రకరణం)

1264. హజ్రత్ ఖతాదా బిన్ మిల్హాన్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని పున్నమి దినాల్లో అంటే 13, 14,15 తేదీల్లో ఉపవాసం పాటించమని ఆజ్ఞాపించేవారు. (అబూదావూద్)

١٢٦٤ ـ وعنْ قتادَةَ بنِ مِلحَانَ، رَضِيَ اللهُ عَنهُ قَالَ: كانَ رَسولُ اللهِ ﷺ يَأْمُرُنَا بِصِيَامِ أَيَّامِ البِيضِ: ثَلاثَ عَشْرَةَ، وَأَرْبَعَ عَشْرَةَ، وَخَمْسَ عَشْرَةَ. رواهُ أَبُو داوُدَ.

(సుననె అబూదావూద్లోని ఉపవాసాల ప్రకరణం)

1265. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) స్వస్థలంలో వున్నా, ప్రయాణంలో వున్నా సరే; పున్నమి దినాల ఉపవాసాన్ని మాత్రం విడిచిపెట్టేవారు కారు. (నసాయి-హసన్)

١٢٦٥ ـ وعنِ ابنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنهُمَا قالَ: كانَ رسولُ اللهِ ﷺ لا يُفْطِرُ أَيَّامَ البِيضِ فِي حَضَرٍ وَلا سَفَرٍ. رواهُ النَّسائي بإسنادٍ حَسَنٍ.

(సుననె నసాయిలోని ఉపవాసాల ప్రకరణం)

## ముఖ్యాంశాలు

చాంద్రమాన నెలల్లోని 13,14,15వ తారీకులను పున్నమి దినాలని అంటారు. ఆయా రాత్రుల్లో చంద్రుని పరిమాణం క్రమంగా తగ్గుతూపోతుంది. మొత్తానికి ఆ రోజుల్లో ఉపవాసం పాటించటం శ్రేష్ఠమైన పద్ధతి. ఒకవేళ ఇతర దినాల్లో పాటించినా తప్పులేదు.